స్త్రీ రచన :

# ప్రాణాలు రక్షించిన వోటు....

వుల్లగంటి సరస్వతిదేవి.

★

'లక్ష్మి ఏమిటే రెండురోజులనుంచి పనికి రావటం లేదు. ఇలాగా చెప్పకుండా రాకపోతే ఎలాగ ?'

'అమ్మగారు నా మనమడికి చాలా జబ్బుగా వుందండి.'

'ఏమిటే, ఏమి జబ్బే, ఏమైనా మందు యిప్పించుతున్నావా ?'

ఇప్పించుతున్నానండి అమ్మగారు. పాపం ఆ డాక్టరుగారు నేను యీ దఫా చెప్పానో లేదో వెంటనే వచ్చి మందు యిస్తున్నారండి. టైఫాయిడు జ్వరమట. సూదిమందుకూడా వారే తెచ్చి సహాయము చేస్తున్నారండి.

'ఎవరే ఆ డాక్టరు యీ దఫా పిలవంగానే వచ్చారంటూన్నావు. ఇదివరకు ఎప్పుడైనా రమ్మని పిలిచితే రాలేదటే.'

అవునండి. మేము యీ వూరికి వచ్చి 20 సం॥ అయిందండి. అప్పటినుంచి మీదయవలన అందరం ఖులాసాగా యున్నాము. మా యింటి ఆయనకు క్రిందటి సంవత్సరం చాలా జబ్బు చేసిందండి. నేను యీ డాక్టరుగారిదగ్గరకు వెళ్ళి మేము బీద వారము. మా యింటివారికి చాలా జబ్బుగా యున్నది. వారు ఫ్యాక్టరీపనికి వెళ్ళేవారు. నేను మీ బోటివారి యిండ్లలో పనిచేసుకుని బ్రతుకుతున్నాము. మా వారికి జబ్బుగా వుండి పనిలోనికి పోకుండుటవల్ల యింట్లో చాలా కష్టముగా యున్నది. మా వారికి జబ్బు నయము చేయండి పనిలోకి వెళ్ళిన తరువాత మీకు కొద్దికొద్దిగా యిచ్చుకుంటాము. అని నేను చాలా బ్రతిమలాడి దీనంగా చెప్పకున్నాను. కాని డాక్టరుగారు రాలేదు. మందు యివ్వలేదు. తిరిగి తిరిగి నేను వూరుకున్నాను. మా యిరుగుపొరుగు చెప్పిన వైద్యం చేసినాను. వెంకటేశ్వరస్వామికి ముడుపు కట్టుకున్నాను. ఆ భగవంతుని దయవలన మా వారికి ఖులాసా చిక్కినది.

ఈ సంవప్సరం నా మనమడికి జబ్బు చేసింది. రోజు జ్వరము వచ్చుచున్నది. ఇరుగుపొరుగు వారు ఎన్నిమందులు పోసినా జ్వరము తగ్గలేదు. నేను మరల డాక్టరు దగ్గరకు వెళ్ళుతానన్నాను. నీవు యిదివరలో పిలచినా రాలేదు. వారు వెళ్ళవద్దు అని యింట్లో అన్నారు.

నాకే ప్రాణం వుండక, పిల్లవానిమీద ప్రేమచేత డాక్టరుగారి కాళ్లు పట్టుకొని బ్రతిమలాడి అయినా పిల్లవానిని బ్రతికించుకుందామని డాక్టరు గారి యింటికి వెళ్లాను.

ఎలాగవచ్చింది అలాగే పోవాలి



"మీరీ ఎలక్షన్‌లో గెలిచి కొన్నిలేరు అవుతారో లేదో గాని, ఓట్లు కొనుక్కోవడంలో ఎంత డబ్బు తగలేస్తున్నారో కాస్త ఆలోచించండి."

"ఓస్ ! పిచ్చిదానా ! నల్లబజారు వర్తకంలో వచ్చిన డబ్బులో యీ తగలేస్తున్నది ఏపాటి లెద్దూ ! ఈ డబ్బంతా ఆ నల్ల చలవేగదా, ఎలాగొచ్చిందో, అలాగే వెళ్తుంది."

డాక్టరుగారి యింటినిండా జనం వున్నారు: ఒకవైపు ఆడవారు. రెండవవైపు మగవారు వున్నారు. మగవారి పనులు పూర్తిచేసి ఆడవారు వున్నచోటుకు వచ్చినారు. అప్పుడు డాక్టరుగారి తో నా మొర చెప్పుకున్నాను.

డాక్టరు : మీది ఏ వూరు ?

లక్ష్మి : మాది యీ వూరేనండి. సూర్యారావు పేట. ఈ వూరిలో 20 సం॥ నుండి వుంటూ యున్నాము. ఏదో మీ దయవల్ల ఒక పూరిపాక కట్టుకున్నాము.

డాక్టరు ! మీది ఏ వార్డు ?

లక్ష్మి : అది. ఏమిటో నాకు తెలియదండి. మేము కార్లు ఆగే బజారుకు ప్రక్క సందులో వున్నామండి.

డాక్టరు : మీకు ఓటు వున్నదా ?

లక్ష్మి : అంటే నాకు తెలయదండి.

డాక్టరు : (ఓట్ల జాబితా తీసి) నీ పేరు.

లక్ష్మి : వంకాయల మహాలక్ష్మి.

డాక్టరు: ఓ యస్. మీ యింట్లో మూడు ఓట్లు వున్నాయి. సరే మీ యింటికి వస్తాను. పిల్లవానికి మందు యిస్తాను. త్వరలో నయమవుతుంది. ఇలు నీ పేర వున్నది. నీకు ఒక వోటు, మీ వారికి, మీ అబ్బాయికికూడా వున్నవి. మొత్తం మూడు ఓట్లు వున్నవి. కనుక నీవు మీ యింట్లో నేను యీ వార్డుకు మునిసిపల్ ఎలక్షన్లో నించుంటాను. మీ మూడు ఓట్లు నాకు యీ రంగు పెట్టెలో వేయవలసినది అని రంగు పెట్టె చూపినాడు.

సరేనని నేను యింటికి వెళ్లాను. డాక్టరుగారు కారులో వచ్చారు. మావారితో మాట్లాడినారు, నా మనమునికి మందుయిచ్చారు. రోజు వుదయం, సాయంత్రం మా యింటికి వచ్చి చూచి వెళ్లుతున్నారు.

నిన్నటికంటే జ్వరము చాలా తగ్గినది. ఈ రోజు కూడిమందు యిస్తానంటే నేనుకూడా వుండి డాక్టరుగారు వచ్చి వెళ్ళిన తరువాత వచ్చినానండి. కొంచెము ఆలస్యము అయితే మీరే వాకిలి తుడుచుకుంటారు ఫరవాలేదు అనుకుని వచ్చానండి.'

'లక్ష్మి ఓటు ఎంత చేసింది.'

'అవును అమ్మగారు అది లేకపోతే మేము కనిపించేవారము కామండి.'




ఉబ్బసానికి ఊపిరితిత్తుల వ్యాధులకు పురోహిత్ వారి శ్వాసహరి వాడాలని వైద్యులు చెప్పుతారు. ఇతర మందులచే ఉబ్బస వ్యాధి త్వరగా కుదర్చవచ్చుననుట అబద్ధము. అవి వ్యాధిని నిర్మూలించక లక్షణాలను అణచిపెట్టి మరింత జాస్తిఅగునట్టు చేస్తాయి.

పురోహిత్ వారి శ్వాసహరి శాశ్వతంగా వ్యాధిని కుదుర్చును. మీరు సుఖంగా నిద్రపోతారు. సుఖంగా భోజనం చేస్తారు. బాగా అరిగించుకుంటారు. క్రమముగా ఆరోగ్యం బాగుపడుతుంది. మీ ఊపిరితిత్తులు బలపడును. ఉబ్బసం శాశ్వతంగా తగ్గిపోతుంది.

రు. 3-6-0, 5-2-0, 10-0-0 ల ధరలలో, 3, 6, 12 ఔన్సుల సీసాలు లభ్యమగును. కావలసినవారు ఇంగ్లీషులో జాబులు వ్రాయాలి.

తయారుచేయువారు :

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,
కొల్హాపూర్.

స్టాకిస్టు: మెసర్స్ అప్పా & కో.,
కెమిస్ట్సు, చైనాబజార్, మద్రాసు.

ఉబ్బసాన్ని పోగొట్టేందుకు
డాక్టర్ల మంచి మందు
శ్వాసహరి




పురోహిత్ స్వాశహారం

DR. PUROHIT PHARMACY, KOLHAPUR.